ప్రజాశక్తి

శనివారం 21 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నీళ్లు రాకపోతే చావే శరణ్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎదుట వరి రైతుల ఆవేదన
- కొమ్మమూరు కాలువకు వెంటనే నీళ్లివ్వాలని వివిఎస్ఆర్ డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నీరు రాకపోతే పంటలు చేతికందవని.. పంటలు చేతికందకపోతే తమకు చావే శరణ్యమని వరి రైతులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కారంచేడు మండలం, స్వర్ణ గ్రామం పరిధిలో కొమ్మమూరు కాలువ కింద సాగునీరు అందక ఎండిపోయి బీటలు వారిన పొలాలను స్వర్ణ రైతులతో కలిసి శ్రీనివాసరావు పరిశీలించారు. కొమ్మమూరు కాలువ కింద పంటలు వేసిన రైతులు నిరాశ, నిస్పృహతో ఉన్నారు. కళ్ల ముందే ఎండిపోతున్న వరి పంటను చూస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సాగునీరందక ఆయిల్ ఇంజన్లు పెట్టి ఉన్న నీటిని పొలాలకు తోడి పోస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంటను పరిశీలించి వి.శ్రీనివాసరావు ఎదుట రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఇప్పటివరకు రైతులు ఒక్కొక్క ఎకరాకు

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు పెట్టారని, ప్రభుత్వం అదుకోకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అత్యవసరంగా కొమ్మమూరు కాలువకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరి రైతుల సాగునీటి సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వంపై రైతుల యుద్ధం తప్పదన్నారు. వారంలోపు ప్రభుత్వం నీరు అందించలేక పోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, రైతు సంఘం నాయకులు రాయని వినోద్, సిపిఎం నాయకులు యన్.బాబూరావు, పి.కొండయ్య, జి.ప్రతాప్, ఎం.వసంతరావు, స్వర్ణ గ్రామ రైతులు హనుమంతరావు, ఏడుకొండలు, శివాజీ, మేకల మల్లికార్జునరావు, నూతలపాటి రవికుమార్, కటికి సింగయ్య, బి.ఏడుకొండలు, చింతపల్లి హనుమంతరావు, కట్టిబోయిన పోతురాజు, మెట్టు ఏడుకొండలు, తిరుమలశెట్టి శంకరం, కట్ట రవి, కట్ట శామ్యూల్ పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న వి.శ్రీనివాసరావు

ఒంగోలులో దీక్షను తాత్కాలికంగా విరమిస్తున్న యుటిఎఫ్ నేతలు

జిపిఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం

యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

8లో

నకిలీ స్టాంపుల కేసును
త్వరగా తేల్చండి..

- సిఐడి సహకారం కూడా తీసుకోండి
- కలెక్టర్, ఎస్పీలకు సూచించిన సిఎంఒ ముఖ్యకార్యదర్శి
- బాలినేని సమక్షంలో సిఎంఒలో ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఐడి సహకారం కూడా తీసుకొని నకిలీ స్టాంపుల కేసు విచారణ వేగవంతం చేయాలని సిఎంఒ ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజి సీతారామాంజనేయులు జిల్లా కలెక్టర్, ఎస్పీకి సూచించారు. నకిలీ స్టాంపుల కేసు విచారణ సక్రమంగా లేదని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. సిఎంఒ ఉన్నతాధికారుల ఆహ్వానం మేరకు గురువారంనాడు ఆయన విజయవాడ వచ్చిన సంగతి తెలిసిందే.. సిఎంఒకి వెళ్లి ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డితో సమావేశమై తాజా పరిస్థితులపై చర్చించారు. నకిలీ స్టాంపుల వ్యవహారంలో కొందరిని అరెస్టు చేసి కొందరి పేర్లు బయటకు పోలీసులే లీకులు ఇవ్వడం

వల్ల తనకు ఇబ్బందిగా మారిందని బాలినేని ఆయనకు వివరించారు. విచారణ సక్రమంగా లేదని ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా అధికారులకు సరైన మార్గదర్శకం చేయాలని కోరారు. బాలినేనితో భేటీ అయ్యాక కేసు విచారణ సక్రమంగా లేదని గుర్తించిన ధనుంజయరెడ్డి వేగవంతం చేయించే చర్యలపై దృష్టి సారించారు. సిఎంఒకు రావాలని కలెక్టర్, ఎస్పీలకు శుక్రవారం నాడు సమాచారం అందించారు. వెంటనే కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మల్లికగర్గ్ హుటాహుటిన సిఎంఒకు వెళ్లారు. అక్కడ మాజీ మంత్రి బాలినేని సమక్షంలో కలెక్టర్, ఎస్పితో భేటీ నిర్వహించారు. ఈ కేసులో ఎవరున్నా వదిలిపెట్టవద్దని, బాలినేని సూచించినట్లుగానే విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ధనుంజయరెడ్డి స్పష్టంగా చెప్పారు. కేసులో సిట్ ఏర్పాటు, దర్యాప్తు, ఇప్పటికే చేపట్టిన విచారణ, అరెస్టులపై ఎస్పీ ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు వివరించారు. విచారణకు అవసరమైన సిబ్బంది సరిపడా లేరని కలెక్టర్, ఎస్పీ చెప్పగా అవసరమైతే సిఐడి అధికారుల సహకారం తీసుకుని కేసును త్వరగా తేల్చాలని సూచించారు. సిట్ బృందానికి ఇప్పుడు

2లో

నకిలీ స్టాంపుల కేసును త్వరగా తేల్చండి..

(మొదటిపేజీ తరువాయి)

సిఐడి అధికారులు కూడా కలవనున్నారు. వారిని ఎలా వినియోగించుకోవాలన్నది ఎస్పీ, కలెక్టర్ ఆలోచించి.. నిర్ణయం తీసుకోవాలి. ఈ కేసులో ఉన్న నిందితులను ఏ పార్టీవారైనా వదిలిపెట్టవద్దని తాను సూచించినట్లు మాజీ మంత్రి బాలినేని 'ప్రజాశక్తి'కి తెలిపారు. అక్కడ విచారణ వేగవంతంగా లేనందునే సిఎంఒ దృష్టికి తీసుకుపోగా స్పందించి కలెక్టర్, ఎస్పీలను పిలిచి మాట్లాడారని చెప్పారు. కలెక్టర్, ఎస్పీల పనితీరును తాను తప్పుపట్టలేదని, విచారణ వేగవంతం చేయాలనే చెప్పానన్నారు. వారిని బదిలీ చేయాలని తాను చెప్పినట్లు సాగుతున్న ప్రచారం కూడా సరికాదని బాలినేని పేర్కొన్నారు. ఒంగోలులో సుమారు 25 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన నిధుల గురించి.. సిఎంఒతో చర్చించానని, అతి త్వరలోనే నిధులు విడుదల చేస్తారని, పట్టాల పంపిణీ జరుగుతుందని వెల్లడించారు. మంచినీటి సరఫరా స్కీమ్ టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభం కాకపోవడంపైనా సిఎంఒతో చర్చించానని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. సిఎంఒ జోక్యంతో బాలినేని అసంతృప్తి వ్యవహారానికి కూడా తెరపడ్డట్లుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

నియామక పత్రం అందుకుంటున్న కైపు వెంకట కృష్ణారెడ్డి

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'కైపు'

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం విఠలాపురం గ్రామానికి చెందిన కైపు వెంకట కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు శివార్జున్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు శివార్జున్, కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ఈ సందర్భంగా వెంకట కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, రవి, రసూల, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

ప్రజాశక్తి-గిద్దలూరు

గ్రీన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఓ బాలుడి గుండె శస్త్ర చికిత్సకు రూ.10 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారుకు చెందిన ఉప్పరి రాజేష్, తిరుపతమ్మ ఆరేళ్ల కుమారుడు ఉప్పరి వాసు ఉన్నాడు. ఆ బాలుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపతున్నాడు. రాజేష్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. బాలుడికి తిరుపతి స్విమ్స్‌లో ఆపరేషన్ చేయాల్సింది. దీంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రాజేష్ కుటుంబ సభ్యుల గురించి తెలుసుకున్న గ్రీన్ రూరల్ డెవలప్‌మెర్ సొసైటీ అధ్యక్షుడు బిజ్జం సుధాకర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బొంతా మధుసూధన్ రెడ్డి, కార్యదర్శి మారుతి ప్రసాద్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి ప్రాంత అభివృద్ధే లక్ష్యం : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

వెనుకబడిన కనిగిరి ప్రాంతం అభివద్ధే లక్ష్యంగా కషి చేస్తున్నట్లు టిడిపి కనిగిరి నియోజకవర్గ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెంలో మన ఊరు -మన ఉగ్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ప్రజల సమస్యలు తెలుసుకుంటూ చైతన్య పరుస్తూ ముందుకు సాగారు. బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబు అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు, వైసిపి దుర్మార్గపు పాలనపై ప్రజా చైతన్యం కలిగించేందుకు మన ఊరు-మన ఉగ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, నుదురుపాటి సుబ్బయ్య, మాలపాటి ఓబుల్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, బారా ఇ మామ్, పాలూరి సత్యం, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి.నారాయణ, గంగిరెడ్డి నాగిరెడ్డి, నంబుల కొండయ్య, బాలు, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-పొదిలి

లాల్ ఫౌండేషన్ దాతృత్వం అభినంద నీయమని తహశీల్దారు ఆశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని నేతపాలెం అంగన్‌వాడీ పాఠశాలలో లాల్ ఫౌండేషన్ అధినేత, ఆల్ మోమిన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ ఖయ్యుమ్ మూడో వర్ధంతి సందర్భంగా 20 అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు వందల కుర్చీలు శుక్రవారం బహూ కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సేవలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సిడిపిఒ సుధా మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో లాల్ ఫౌండేషన్ సంస్థ మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండిఅశోక్, అంగన్‌వాడీలు, లాల్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కానరాని చినుకు జాడ..

ఎండిన చెరువులు

ప్రజాశక్తి-పిసిపల్లి

వాన జాడ కనిపించడం లేదు. చెరువులు నిండలేదు. పిసిపల్లికి శాశ్వత నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వాలు మారినా శాశ్వత నీటి సౌకర్యం కల్పించడంలో పాలకులు విఫలయ్యారు. మండలం పూర్వం నుంచి వ్యవసాయంపై ఆధారపడింది. వర్షాలు సకాలంలో కురిసే సమయంలో చెరువుల్లో పుష్కలంగా నీరుండేది. దిగుడు బావులు, చేద బావులు ఉండేవి. అప్పట్లో ఆహార పంటలతోపాటు వాణిజ్య పంటలైన పండ్ల తోటలతో మండలం మొత్తం పచ్చని పైర్లతో కళకళలాడుతుండేది. నేడు వరి సాగు నామమాత్రంగా ఉంది. పండ్ల తోటలు కూడా నామామాత్రంగానే ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువు ఎండిపోయి. మండలం మొత్తం మీద పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో మొత్తం 24 చెరువులు ఉన్నాయి. ఆయకట్టు పరిధి దాదాపుగా 3,363 ఎకరాలు ఉంది.మండలంలో గత పదేళ్లుగా వర్షపాతం తగ్గుతూ వస్తోంది. సగటున పడాల్సిన వర్షం ఒకేసారి అధికంగా పడుతోంది. తుఫానులు సంభవించినప్పుడు ఎక్కువ వర్షపాతం నమోదవుతోంది. అది పంటలు పండేందుకు గానీ, చెరువులలోకి నీరు చేరేందుకు కానీ ఉపయోగపడటం లేదు. మండలంలో ప్రధానంగా మారెళ్లచెరువు కింద 890 ఎకరాలు, నేరేడుపల్లి చెరువు కింద 400 ఎకరాలు, పెదఇర్లపాడు చెరువు కింద 285 ఎకరాలు, తలకొండపాడు చెరువు కింద 275 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టు పరిధిలో చెరువుకు నీరు చేరి వరి పండటం లేదు. గతంలో నీరు పుష్కలంగా ఉన్న రోజుల్లో వరి పంటతోపాటు కోతల సమయంలో పిల్లిపెసర కూడా వేసవిలో పచ్చిగడ్డి కింద వేసేవారు. అప్పట్లో ఎండుగడ్డి బయట కొనేవారు కాదు. ప్రస్తుతం తలకొండపాడు, మర్రికుంటపల్లి, పాలేటిపల్లి, ముద్దపాడు, పాలేరు రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీటి వలన బోర్ల మీద సాగు చేస్తున్నారు. గత సంవత్సరం 515 ఎకరాలు సాగు చేయగా ఈ సంవత్సరం 265 ఎకరాలు నామ మాత్రంగానే సాగు చేశారు. ఈ విధంగా వర్షాలు లేక చెరువులు ఎండిపోయాయి. వ్యవసాయం ముందుకు సాగడం లేదు. వ్యవసాయం సంక్షోభంలో ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. వ్యవసాయం బాగా ఉన్న రోజుల్లో మండలానికి వలసలు తక్కువగా ఉండేవి. ఊరికి 10, 15 మంది భూములు లేని పేదలు మాత్రం అప్పట్లో బేల్దారీ పనుల కోసం తెలంగాణా వెళ్లేవారు. మరికొందరు గుంటూరు, ముఠా పనుల కోసం కొందరు విజయవాడ వెళ్లేవారు. ప్రస్తుతం గ్రామాల్లో 60 శాతం మంది ప్రజలు వలసలు వెళ్లారు.

అడుగంటిన మారేళ్ల చెరువు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెం:73/2023,

ఎఫ్.డి.పి నెం:1082/2022

ఓ.ఎస్.నెం:148/2021

ముండ్ల నాగేశ్వరరావు మరియు వగైరాలు ... పిటిషనర్లు

వర్సెస్

1.చుండూరి సుబ్బారావు (డైడ్)మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్.

టు,

2.చుండూరి అరుణ కుమారి భర్త సుబ్బారావు,

3.చుండూరి కృష్ణ చైతన్య తండ్రి సుబ్బారావు(లేట్),

ఇరువురిది ఉప్పలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పిటీషనర్స్ దాఖలు చేసిన పై నెంబరు దావాలో ఒకటవ రెస్పాండ్ చనిపోవుట వలన సదరు రిజిస్టర్ తనాఖ బాకీవసూలు నిమిత్తం 1వ రెస్పాండెంట్/ప్రతివాదివారసులైన మిమ్మల్ని పార్టీలుగా చేర్చుటకు శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిన మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు తేదీ:08-11-2023 నకు వాయిదా వేసిఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడనని తెలుసుకొనవలయును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:08-11-2023 ఇట్లు

పొదిలి

షేక్ షబ్బీర్, MBA, LLB,

పిటిషనర్స్ తరపు న్యాయవాది,

పొదిలి,ప్రకాశం జిల్లా.

సెల్ :9440250903

పాలుట్లలో డిడిటి స్ప్రేయింగ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడేన్ని జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులతో మాట్లా డారు. విష జ్వరాలపై ఆరా తీశారు. అనంతరం జ్ఞానశ్రీ మాట్లాడుతూ పాలుట్లకు చెందిన దేశావత్ పాపిడి బాయి (60) అనే మహిళ తగాదాలతో పాటు వ్యక్తిగత కారణాల వల్ల పురుగు మందు తాగి మరణించినట్లు తెలిపారని చెప్పింది. అలాగే జానావత్ నానిబాయి (63) అనే మహిళ దీర్ఘకాలికంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. పాలుట్లలో ముందు జాగ్రత్తలో భాగంగా రెండు వైద్య ఆరోగ్య బృందాలను నియమించామన్నారు. అనంతరం జ్వరపీడితులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. ఇంటింటికి డిడిటిని పిచికారి చేయించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మలేరియా జిల్లా అధికారి జ్ఞానశ్రీ

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీస్ నెం.

884/2023-24 నుండి 894/2023-24 వరకు, తేది:20-10-2023.

			టెండర్ నోటీస్ నెం. 884/2023-24 నుండి 893/2023-24 వరకు	టెండర్ నోటీస్ నెం. 894/2023-24 నుండి
1.	మొత్తం పనుల సంఖ్య .	:	10	1
2.	మొత్తం పనుల అంచనా విలువ	:	రూ 14.30 లక్షలు	రూ.40.00 లక్షలు
3.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది.	:	20-10-2023 సాయంత్రం 4.00 గం. నుండి.	20-10-2023 సాయంత్రం 4.00 గం. నుండి.
4.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది.	:	25-10-2023 ఉదయం 11.00 గం. ల వరకు.	30-10-2023 సాయంత్రం 4.00 గం.లవరకు.
5.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్ లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయము.	:	25-10-2023 ఉదయం 11-15 గం.ల వరకు.	30-10-2023 సాయంత్రం 4-15 గం.ల వరకు.
6.	ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము.	:	25-10-2023 ఉదయం 11-30 గం. లకు.	30-10-2023 సాయంత్రం 4-30 గం.లకు .

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా.

www.apeprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం//

కమీషనర్

ఒంగోలు నగరపాలక సంస్థ.

ప్రజాశక్తి 3
శనివారం 21 అక్టోబర్ 2023

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని రాపర్ల సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు వైద్యం కోసం సుదూర పట్టణ ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇంటివద్దనే మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశ పెట్టారన్నారు జడ్‌పిటిసి యాదల రత్నభారతి ,ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేకాధికారి అశోక్‌బాబు మాట్లాడూతూ ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 7రకాల పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ బట్టి మందులు అందజేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ జగన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డ్వాక్రామహిళలు ఏర్పాటు చేసిన పౌష్టికాహర వంటకాలను రుచి చూశారు. ఈకార్యక్రమంలో సర్పంచి డాకా అనసూర్యమ్మ రమణారెడ్డి దంపతులు ,ఎంపిడిఓ డి.జయమణి, తహాశీల్దారు సుజన్ కుమార్ , వైసిపి మండల అధ్యక్షుడు పి. శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు ఇనగంటి రమణారెడ్డి, కె.శ్రీను, కె.విజయకుమార్, మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్ బాబు పాల్గొన్నారు. **మద్దిపాడు :** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదల ఇంటి ముంగిటే వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే సుధాకర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని ఇనమనమెల్లూరులో జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరినీ సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా తయారు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండల అధ్యక్షుడు అప్పారావు, స్థానిక సర్పంచి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహాశీల్దారు రజినీ కుమారి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.**కొనకనమిట్ల :** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వైస్ ఎంపిపి వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వెలిగండ్ల సచివాలయ వద్ద ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సురక్ష శిబిరాలను 45 రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరాల్లో ఇసిజి, కంటి పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పోషకహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, సర్పంచి పాతకోట వెంకటరెడ్డి, నాయకులు నబీ, పాలూరి వెంకటేశ్వర్లు, బేతా ప్రకాష్‌రెడ్డి, సర్పంచి పి.పిచ్చయ్య, మాజీ సర్పంచి పి.రామయ్య, వైద్యాధికారులు బాలయ్య, పథ్వీరాజ్, మహమ్మద్ రఫీ, వెంకటరమణ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కనిగిరి :** పేదలు జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి-7 సచివాలయ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని అబ్దుల్ గఫార్ ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో విద్య వైద్య పేద మధ్యతరగతి ప్రజలకు అందని దాక్షగా ఉండేదని తెలిపారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ డివిఎస్. నారాయణరావు మాట్లాడుతూ దీర్ఘ కాలిక రోగాలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వరంలా మారినట్లు తెలిపారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రియార్నానంద, ఫణి కుమార్, సూపర్ వైజర్ రజియా బీ, మెప్మా అధికారి రఘు, అంగన్ వాడి సూపర్ వైజర్ మల్లీశ్వరి, మున్సిపల్ ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు, నాయకులు దాసరి మురళి శ్రీను మున్సిపల్, సచివాలయ, హెల్త్ సెక్రెటరీలు, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు **యర్రగొండపాలెం :** పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే వైద్యం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బోయలపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యానికి ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు కె.రవీంద్రారెడ్డి, దూపాడు ప్రభుత్వ వైద్యాధికారి లక్ష్మిదేవి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ హైమావతి, వైసిపి నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, షేక్ వలి, జబివుల్లా పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని రామకష్ణాపురం సచివాలయంలో-1లో పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షులు ఆసాధి అంకాలరెడ్డి, చీరాల మండల జేసీఎస్ ఇన్‌ఛార్జి బుర్ల సాంబశివరావు, ఎంపిటిసి గోలి నాగరాజు, మాజీ వైస్ ఎంఎంపీ నాదెండ్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మండా సత్యం, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, దివి జయరావు, సుబ్బారావు, మున్నం కిరణ్‌రెడ్డి, పసుపులేటి కోటయ్య, పొగర్త ఆంజనేయులు, అందే చంటి, అందే సుబ్బారాయుడు, రమణయ్య, ఇందేటి రమణయ్య, గుర్రం జాన్సన్, బక్క అద్దంకిరెడ్డి, ముచ్చు దేవేంద్ర, పర్వతనేని శ్రీను పాల్గొన్నారు. **వేటపాలెం:** జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం దేశానికి తలమానికమని వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 6 కోట్లకు పైగా ఉచిత వైద్య పరీక్షలతో సరికొత్త రికార్డును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సష్టించారని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి వేటపాలెం మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసిఎస్ మండల ఇన్‌ఛార్జి లేళ్ల శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

కనిగిరిలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న అబ్దుల్ గఫార్

చీరాలలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న కరణం వెంకటేష్‌బాబు

ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు ముందు భాగం

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న ట్రాక్టర్.. 10 మందికి గాయాలు

నాగులప్పలపాడు : ఆర్‌టిసి బస్సును ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో 10 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఆర్‌టిసి బస్సు ఒంగోలు నుంచి చీరాలకు వెళ్తుంది. బస్సు ఉప్పుగుండూరు సమీపంలో హ్యాపీ ల్యాండ్ చర్చి వద్దకు వచ్చేసరికి చిన్నగంజాం నుంచి ఇసుక లోడ్ వస్తున్న ట్రాక్టరు ఢీకొంది. ఘటన స్థలం వద్ద రోడ్డు మార్జిన్‌లో ఉన్న వ్యర్థాలు తగలబెట్టడంతో దట్టంగా పొగ వచ్చింది. పొగ కారణంగా ఎదురుగా వస్తున్న బస్సు కనిపించక పోవడంతో ట్రాక్టరు ఢీకొంది. బస్సుడైవరు సడన్ బ్రేకు వేయడంతో బస్సులో ప్రయాణిస్తున్న 10మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108వాహనంలో స్థానిక ప్రయివేట్ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బుల్లెట్
- తండ్రి మృతి
- కుమారుడికి గాయాలు

మార్టూరు రూరల్ : బుల్లెట్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో తండ్రి మృతిచెందాడు. కుమారుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని దుర్గమల్లేశ్వరి ఆలయం వద్ద జాతీయరహదారిపై శుక్రవారం చోటుచేసుకంది. మార్టూరు ఎస్ఐ కోడూరి కమలాకర్ కథనం ప్రకారం... చెన్నై సిటీకి చెందిన కిషోర్ తన కుమారుడు వెత్రీ తో కలిసి బుల్లెట్‌పై హైదరాబాద్ వెళుతున్నాడు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బుల్లెట్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో కిషోర్‌కు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. బుల్లెట్ వెనుక కూర్చున్న వేత్రికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మార్టూరు పోలీసులు,108 సిబ్బందికి సమాచారం అందించారు.108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కిషోర్ మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిప్యూటీ తహాశీల్దారుకు వినతి

గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహాశీల్దారుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఏరియా రైతు సంఘం కన్వీనర్ వి.రామకష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో 26 జిల్లాలకు గాను 16 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షం సక్రమంగా పడలేదని తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కరువుపరిస్థితి ఏర్పడినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని మండలాలను కరువు మండ లాలుగా ప్రకటించాలన్నారు. రైతులకు రుణాలకు వడ్డీ మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావి కష్ణారెడ్డి, బివి. జగన్మోహన్ రెడ్డి, సిహెచ్. రమణ, ఎం. ప్రసాద్, ఆర్. లక్ష్మీనారాయణ రెడ్డి, ఇ వెంకట్రామిరెడ్డి, జి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆటోమొబైల్ షాపు షట్టర్ పగలగొట్టి

రూ.70 వేల నగదు చోరీ

ఎటిఎంలోనూ చోరీకి యత్నం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో రెండు చోట్ల దొంగలు గురువారం రాత్రి హల్‌చల్ చేశారు. తొలుత ఓ షాపు షట్టర్ పగలగొట్టి నగదు, సీసీ కెమెరా ఫుటేజీని తీసుకెళ్లారు. అనంతరం కోఆపరేటివ్ బ్యాంకు ఎటిఎంను పగలగొట్టారు. డబ్బులు రాక పోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న ఎస్ఐ టి.శ్రీరామ్ ఘటనా స్థలాలను శుక్రవారం పరిశీలించారు. దొంగలు తొలుత పాత బర్రెల సంత వద్ద మురళీకష్ణ ఆటో స్పేర్‌పార్ట్స్ షాపు షట్టర్ పగలగొట్టి షాపులోని రూ.70వేల నగదు, ల్యాప్‌టాప్ తీసుకువెళ్లారు. అదే విధంగా దుకాణంలోని సీసీ కెమెరాలు, వాటికి సంబంధించిన హార్డ్‌డిస్క్‌లు తీసుకెళ్లారు. షాపు యజమానించిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమరాజుపల్లి రోడ్డులో దొంగలు పగులకొట్టిన కోపరేటివ్ బ్యాంకు ఎటిఎంను ఎఎస్ఐలు మహబూబ్‌బాషా, ఎస్‌కె.బేగ్ పరిశీలించారు. క్లూస్‌టీం ఘటనా స్థలాలను పరిశీలించారు. అక్కడి సిసి కెమెరాల్లోని ఫుటేజ్‌ను పరిశీలించగా అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి ఎటిఎంలోకి ప్రవేశించి చోరీకి యత్నించినట్లు నమోదైంది. నగదు తీసుకోవడం సాధ్యం కాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ సమయంలో ఎటిఎంలో రూ.2,65,400 నగదు ఉంది. సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఎస్ఐ టి.శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

దొంగలు పగుల కొట్టిన ఎటిఎంను పరిశీలిస్తున్న పోలీసులు

సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ దీక్షలు

అద్దంకిలో దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - అద్దంకి

సిపిఎస్ రద్దు చేయాలని, జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బంగ్లా రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలను యుటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు జయరావు, సోమేపల్లి హనుమంతరావు ప్రారంభించారు. సిపిఎస్ రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేయకపోగా జిపిఎస్ అనే ఒక కొత్త దుర్మార్గమైన చట్టాన్ని తీసుకురావడాన్ని ఖండిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె బాబురావు అన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని ఒక కొత్త విధానాన్ని ఈ రాష్ట్రంలో తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఆ విధానం ఉద్యోగులకు ఆమోదయోగ్యంగా లేదని అన్నారు. తక్షణమే ఆ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హరిబాబు కోరారు. జిపిఎస్ విధానం గురించి చేసి చట్టాన్ని వెనుక తీసుకునే వరకు తమ నిరసన దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఈ రామారావు, ప్రధాన కార్యదర్శి బి పూర్ణచంద్రరావు, గౌరవాధ్యక్షులు ఎస్‌కె మస్తాన్‌వలి, బి చంద్రశేఖర్, కె గంగాధర్, ఎస్‌కె పీర్‌సాహెబ్, కోటేశ్వరరావు, సర్వేశ్వరరావు, పి కృష్ణారావు, దామా నాగేశ్వరరావు, అయితా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం తాలూకా సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె వెంకయ్య, జిల్లా కార్యదర్శి ఎంవిబి సుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ సీనియర్ నాయకులు సాయి ప్రసాద్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రాజభూషణం, వివి సుబ్బారావు, నగరం మండల అధ్యక్షులు కె రాంబాబు, నిజాంపట్నం మండలం ప్రధాన కార్యదర్శి గణేష్ రావు, అంబటి జాకబ్ పాల్గొన్నారు.

రేపల్లెలో దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

జగన్ పాలనలో పేదల చెంతకు సంక్షేమం

వేటపాలెం సురక్ష వైద్యశిభిరం పర్యవేక్షిస్తున్న వెంకటేష్

ప్రజాశక్తి - వేటపాలెం

రాష్ట్రంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని దేశాయిపేటలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న జగన్‌కు ప్రజలు అండగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జెసిఎస్ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు మదుల్లూరి సీత మహాలక్ష్మి, మాజీ సర్పంచ్లు కట్టా గంగయ్య, కర్ణ లక్షరావు, ప్రుధ్వి చంద్ర మోహన్, జంగిలి రామారావు, దంతం హనుమంతు, బండారు జ్వాల, వేటగిరి సంజీవరావు, పులి శ్రీనివాసరావు, ఆవుల అశోక్, ఆవుల కొండలు, సాధు రాఘవ, మారుబోయిన పాపారావు, జమ్మి ప్రసాద్ రెడ్డి, ఖాదర్, గురుమూర్తి, బుర్ల శివ, మద్దిన రాంబాబు, గడ్డం వెంకట్రావు, శివకృష్ణ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ఇనగల్లులో జగనన్న సురక్ష వైద్యశిభిరంలో 330మందికి వైద్యులు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరాన్ని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ సందర్శించారు. వైద్యం అందిస్తున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్నకుమార్, ఎంఇఒ వెంకటరామయ్య, గ్రామ కార్యదర్శి జి పరీక్షిత్, నరిశెట్టి శ్రీనివాసు పాల్గొన్నారు.

వేటపాలెం : నిరుపేదలు ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం పొంది హర్షం వ్యక్తం చేస్తున్నారని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. వృద్ధులతో మాట్లాడుతూ మందు బిళ్ళలు, వైద్య పరీక్షల ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, తాహశీల్దారు అశోక్ వర్ధన్, ఈఓఆర్డి శ్రీలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేఏసీ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, గవిని వెంకట్రావు, పులి సోమయ్య, బొంతగొర్ల కోటేశ్వరరావు, గడ్డం పోలీసు, గడ్డం శివయ్య, పులి నాగార్జున, గడ్డం శ్రీను, పిట్టు రవి, పులి ఎర్రకోటయ్య, బుర్ల శివ పాల్గొన్నారు.

ఇనగల్లు సురక్ష వైద్యశిభిరంలో డాక్టర్ ఎస్ విజయమ్మ

జీవో.21ను రద్దు చేయాలి

ఆటో యూనియన్ జిల్లా మహాసభ తీర్మానం

ప్రజాశక్తి బాపట్ల

రవాణా రంగ కార్మికులకు ప్రమాదకరమైన 2జీఒ నెంబర్ 21రద్దు చేసి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు. ఆటో రంగంపై భారీగా పెంచిన ఫీజులు, పెనాల్టీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26, 27, 28తేదీల్లో విజయవాడలో జరిగే మహాసభ జయప్రదం చేయాలని కోరారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక రవాణా రంగంను ఆదాయ వనరుగా భావించి తీవ్రమైన పన్నులు మోపుతుందని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపు అయ్యాయని అన్నారు. మోటార్ వాహన చట్ట సవరణ చేసి ఆ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21గా తీసుకువచ్చి చిన్న చిన్న పొరపాట్లకు తీవ్రమైన శిక్షలు విధిస్తున్నారని అన్నారు. 304ఏ వంటి ప్రమాదకరమైన సెక్షన్లతో కేసులు బనాయించి జైలుకు పంపే చర్యలు చేపట్టారని అన్నారు. రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్ పేరుతో పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రమాదాలు జగుతున్నాయని అన్నారు. వాహనాలు తీవ్ర స్థాయిలో వాహనాలు దెబ్బతింటున్నాయని అన్నారు. విడిభాగాల ధరలు పెరిగాయని అన్నారు. చలానాల పేరుతో, జీవో నెంబర్ 21 అమలుతో భారీగా కేసులు రాస్తూ వాహనాలు రోడ్లపై నడపలేని దుస్థితి తీసుకొచ్చారని అన్నారు. అధ్వాన్నమైన రోడ్లలో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురైతే డ్రైవర్లను బాధ్యులను చేస్తూ కేసులు రాస్తున్నారని అన్నారు. రోడ్లు వేయాల్సిన పభ్రుత్వాన్ని మాత్రం ఎవ్వరూ మాట్లాడటం లేదని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా ప్రైవేటు ఫైనాన్స్ దగ్గర అప్పులు తీసుకొని ఆటోరంగం ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న వారిపై భారాలు మోపడం సరికాదన్నారు. ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వమే పక్కకు తప్పుకుంటే అప్పులు చేసి ఉపాధి పొందుతున్న వారిపై మరిన్ని పన్నులు వేస్తే రవాణా రంగ కార్మికులకు పోరాట బాట తప్ప మరో మార్గం లేదన్నారు. అందుకోసం విజయవాడలో జరిగే మహాధర్నాకు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సభకు ఆటో యూనియన్ నాయకులు మద్దసాని బుచ్చిరాజు అధ్యక్షత వహించారు.

ఆటో యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

నీళ్లులేక ఎండుతున్న వరిపైరు పరిశీలిస్తున్న రైతు నేతలు

తక్షణమే సాగునీరు ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (చుండూరు)

పొట్ట దశలో ఉన్న వరి పంటకు నీరు లేక ఎండిపోతున్నందున తక్షణమే సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కె శ్రీమన్నారాయణ, బి అగస్టీన్ డిమాండ్ చేశారు. చుండూరు మండలం వలివేరు, ఎడ్లపల్లి, చిన్నగాదెలవర్రు, పెదగాదెలవర్రు, పరిమి తదితర గ్రామాల్లో శుక్రవారం రైతులతో కలసి ఎండుతున్న వరి పంటలను పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు పెద్దపీట చేస్తున్నామని ఆర్భాటంగా చెప్పుకుంటుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పంటలకు నీరు లేక పొట్ట దశలో ఉండి ఎండిపోవడం రైతులకు ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఈ దశలో సాగునీరు లేకపోతే రైతులు నిండా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి కోసం రైతులు కాలువల చుట్టూ తిరిగి రాత్రనక, పగలనక నిద్రాహారాలు లేక అడ్డాలు వేసుకుని నీటి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. నీటి కోసం రైతుల మధ్య గొడవలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. నోటి కాడికి వచ్చిన పంట కళ్ళముందే ఎండిపోతుంటే రైతు కన్నీటి పర్వతం అవుతున్నాడని అన్నారు. అధికారులు స్పందించి ఎండుతున్న పంటలను కాపాడేందుకు చివరి భూముల వరకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రక్తదానం చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్తం దానం అన్ని దానాలలో కన్నా అత్యంత విలువైనదని, ఒకరు మరొకరి ప్రాణాలను కాపాడగలిగే శక్తి రక్తదానానికి ఉందని రోటరీ పూర్వపు అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, బ్లడ్ బ్యాంక్ చైర్మన్ మురళి సుధాకరరావు పేర్కొన్నారు. పట్టణంలోని దక్షిణ అద్దంకి నివాసి, గర్భిణీ స్త్రీ కన్నెబోయిన సునీతకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంమని వైద్యులు తెలపగా రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో అద్దంకి నివాసి కనపర్తి స్వాములు రక్తదానం చేశారు. తన ప్రోత్సహంతో 421వ రక్తదానంగా తెలిపారు. కార్యక్రమంలో రక్తదానం చేసిన కనపర్తి స్వాములకు బాధితులు, వారి బంధువులు అభినందనలు తెలిపారు.

ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్‌బాబుతో పేర్లి నాని

యాదాల అశోక్‌ను కలిసిన నాని

ప్రజశక్తి - చీరాల

ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబును వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేర్లి నాని కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఆరోగ్య శ్రీ సేవలు దేశానికే ఆదర్శం అంటూ ప్రశంసించారు. పేద ప్రజల సమక్షం, ఆరోగ్యం, రాష్ట్ర అభివృద్దే ఏజండాగా సిఎం జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అన్నారు. పాదయాత్రలో చెప్పిన ప్రతీ మాటను నెరవేరుస్తున్నారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని గడప వద్దకే కార్పొరేట్ వైద్య సేవలు అందే విధంగా ఆరోగ్య సురక్ష చేపట్టడం అభినందనీయమని అన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పద్మావతమ్మ

అందరికీ సాయపడాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రతి ఒక్కరు సేవాభావంతో అందరికి సాయపడాలని మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి పేర్కొన్నారు. ఆశారేఖ మహిళా మండలి ఆధ్వర్యంలో పద్మావతి చేతుల మీదుగా నువ్వుల శ్రీకాంత్ ఆర్థిక సహకారంతో హెచ్‌ఐవి రోగులకు పౌష్టికాహారాన్ని శుక్రవారం అందించారు. వ్యక్తి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులైనప్పుడు మానసికంగా దృఢంగా ఉండటాన్ని అలవరచుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఇతరులకు సాయపడే గుణాన్ని అలవరచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిబిఒ అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, సంఘ సిఎం శ్రీనివాసరెడ్డి, పిడి శ్రీనివాసరెడ్డి, సిబిఒ సభ్యులు పాల్గొన్నారు.

రావి సీతారావమ్మ మృతి

ప్రజాశక్తి - పర్చూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ వైసిపీ సీనియర్ నాయకులు రావి రామానాథం బాబు మాతృమూర్తి రావి సీతారావమ్మ శుక్రవారం మృతి చెందారు. శనివారం ఉదయం 10గంటలకు ఆడుసుమల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

రావి సీతారావమ్మ

సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-దర్శి

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షను విధాన్ని కొన సాగించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పాతపెన్షను విధానాన్ని కొన సాగించాలని కోరుతూ స్థానిక యుటిఎఫ్ భవనంలో నిరాహార దీక్షలను ప్రారంభించారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మీనగ శ్రీను, కాశీం ఆధ్వర్యంలో ఈ దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను మండల గౌరవాధ్యక్షుడు తిరుపతిస్వాములు, జిల్లా కార్యదర్శి డి.వెంకటరెడ్డి ప్రారంభించారు. సాయంత్రం యుటిఎఫ్ సీనియర్ నాయకులు అనంతరెడ్డి నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షలను విరమింజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. తిరుపతిరెడ్డి, దార్ల శ్రీనివాసులు, రామారావు, చెంచయ్య, కిరణ్‌రెడ్డి, ఏడుకొండలు, రోశయ్య, ప్రసాదరావు, ఎం. యలమందరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం :** సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ రాజీలేని పోరాటం సాగిస్తోంది. అందులో భాగంగా స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిరాహారదీక్షలు ప్రారంభించారు. సిపిఎస్‌తో పాటు జిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షను విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.ఖాశింసాహెబ్, టి.సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రావు, బి.శ్రీరాములు, పి.వెంకటేశ్వర్లు, శంకరరెడ్డి, పాపయ్య దీక్షాపరులకు పూలమాలలు వేసి నిరాహారదీక్షలను ప్రారంభించారు. సిపిఎస్ అంతమే... యుటిఎఫ్ పంతమని ఆ సంఘ నాయకులు నినాదాలు చేశారు. దీక్షల్లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్, సిపిఎస్ డివిజన్ కన్వీనర్ వినుకొండ రాజేష్, పెద్దారవీడు మండల ప్రధాన కార్యదర్శి డి.యల్లమందారెడ్డి, తర్లుపాడు ప్రధాన కార్యదర్శి నాసరయ్య, రఫి, రామకృష్ణ, అల్లూరి శ్రీనివాసులు కూర్చుకున్నారు. దీక్షలకు ఎస్.మహాలక్ష్మి, సీనియర్ నాయకులు ఆర్ఎం. ఝాన్సీపాల్, జె.హైమావతి, ఎన్.ఉమాదేవి వివిధ మండలాల ఉపాధ్యాయులు, జెవివి నాయకుడు వెంకటరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి. గురుస్వామి, షేక్ చాంద్‌బాషా, వెంకటేశ్వరరెడ్డి, పీరాన్‌సాహెబ్, పి.జయరామిరెడ్డి, ఎస్. శ్రీనివాస్‌నాయక్, నారు వెంకటేశ్వరరెడ్డి, డిపి.మస్తాన్, పి.చలమారెడ్డి, వై.ఆంజనేయులు, కాశిరెడ్డి, రమణ పాల్గొన్నారు. **కనిగిరి :** జిపిఎస్, సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని, కోరుతూ యుటిఎఫ్ కార్యాలయంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె. కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాటమే శరణ్యమన్నారు. ఈ దీక్షల్లో మూలే నాగిరెడ్డి, ఖాజా హుస్సేన్, డి శ్రీనివాసులు, మాల్యాద్రి, మూల్య వెంకటేశ్వరరెడ్డి, ఎంకె. షరీఫ్, కోటిరెడ్డి పోలరాజు, ఎం నారాయణరెడ్డి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, జెవివి నాయకులు వి.మాలకొండారెడ్డి, ఎస్‌కె.ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో దీక్షలు నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

దర్శిలో దీక్షలు నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

కనిగిరిలో దీక్షలు నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

'బిళ్లగొంది'లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని బిళ్లగొంది పెంట గ్రామంలో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేశారు. సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వాతావరణంలో మార్పుల కారణంగాబ వాంతులు, విరేచనాలు, విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమ తెరలను వినియోగించ ుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది పిల్లి ఆవులయ్య, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, లక్ష్మీదేవి, శ్రావణి పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

దర్శి : సరైన వర్షాలు లేక కంది పంట బెట్టకు వచ్చిందని, పంటను కాపాడుకొనేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, సస్యరక్షణ శాస్త్రవేత్త ఎం.జాహ్నవి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యధిక మంది రైతులు కంది పంట సాగు చేసినట్లు తెలిపారు. కందిలో బెట్ట పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. బెట్ట పరిస్థితుల నివారణకు ఎకరానికి కిలో పొటాషియం పిచికారీ చేయాలన్నారు. 20 నుంచి 25 రోజుల లోపు నీలి రంగుగా మారిన పంటకు పిచికారీ చేస్తే బెట్ట తగ్గుతుందన్నారు.

టిడిపి నాయకుల ర్యాలీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జైలు నుంచి బయటకు రావాలని కోరుతూ మండల పరిధిలోని ఉప్పు గుండూరు గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు ర్యాలీ నిర్వహించారు. ఉప్పుగుండూరు బస్టాడ్ వద్ద కూలి వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నుంచి పోలేరమ్మ గుడి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్.విజయకుమార్,మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ కుమార్, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, బాపట్ల పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు , కనగాల శ్రీనివాస రావు , గోగినేని ఆంజనేయులు, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జాన్సన్ , బెల్లం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ కార్యదర్శి సెల్వం , ఈదర కష్ణారావు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు నాగమల్లేశ్వరవు , బీసీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ,కొమ్మాల పాటి సురేష్ మహిళా నాయకురాలు ఝాన్సీ , హరినాథ్ , పాలపర్తి బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కార్పొరేటర్ రమేష్‌కు పితృవియోగం

బోసుకు నివాళులర్పించిన జనసేన, టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ తండ్రి మలగా సుభాష్ చంద్రబోస్ (76) అనారోగ్యంతో గురువారం సాయంత్రం కన్ను మూశారు. శుక్రవారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి. ఒంగోలులోని వారి నివాసం వద్ద జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, శ్రేయోభిలాషులు సుభాష్ చంద్రబోష్ భౌతికకాయాన్ని సందర్శించి.. ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, క్రియాశీల సభ్యుల శిక్షణ విభాగం ఛైర్మన్ ఈదర హరిబాబు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీను, జనసేన జిల్లా నాయకులు రాంబాబు, రాయిని రమేష్, కళ్యాణ్ ముత్యాల, ఆలా నారాయణతో పాటు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఉన్నారు.

బోసు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న రియాజ్

సుభాష్ చంద్రబోస్ (ఫైల్)

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇటీవల లండన్‌లో ఉన్నత విద్య అభ్యశించేందుకు వెళ్లి గుండె పోటుతో మతి చెందిన యర్రగొండపాలెం మండలంలోని అమానుగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మి సుబ్బారావు జ్ఞాపకార్ధం శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులలకు సుబ్బారావు కుటుంబ సభ్యులు దుప్పట్లు, నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూ ఉన్నత చదువు కోసం వెళ్లి పొరుగుదేశంలో మృతి చెందడం బాధాకరమన్నారు. సుబ్బారావు ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి ఆంజనేయులు, కోటా డేవిడ్, కాకర్ల కోటయ్య, చిట్టేల వెంగళరెడ్డి, చేదూరి కిశోర్, కొత్త భాస్కర్, తోటా మహేష్ నాయుడు, వేగినాటి శ్రీనివాస్, వడ్లమూడి లింగయ్య పాల్గొన్నారు.

ఎండిపోయిన తోటలను పరిశీలిస్తున్న నాయకులు

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వర్షాభావంతో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొలుకుల గ్రామంలో వర్షాభావంతో దెబ్బతిన్న బత్తాయి, మిరప, పొగాకు, కంది, పత్తి పంటలను రైతు సంఘం బందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతులు కంది, పత్తి, పొగాకు, మిరప, ఉద్యానవన పంటలు సాగు చేసినట్లు తెలిపారు. నీటి కోసం ఒక్కొక్క రైతు ఐదు నుంచి పది బోర్లు వెయ్యి అడుగుల లోతు వేయించినా చుక్క నీరు రావటం లేదన్నారు. ఒక్కొక్క రైతు ఇప్పటివరకు ఎకరాకు రూ.50 వేల మేర పెట్టుబడి పెట్టారన్నారు. ఇంకో పది రోజులు వర్షం పడకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. పొగాకు పంటలకు రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తోలుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపత్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దేవండ్ల శ్రీనివాస్, టిసిహెచ్.చెన్నయ్య, జి.గురునాధం, కెవి.కష్ణగౌడ్, సాంబశివరావు, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

వైసీపీ అసమర్ధ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి చీరాల ఇన్‌ఛార్జి ఎంఎం.కొండయ్య అన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. స్థానిక ఐటిఐ కాలనీలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొగ్గుల పార్ధసారథి, నిమ్మని వెంకట పిచ్చయ్య, మాచర్ల సాంబశివరావు, పన్నెం నాగ శ్రీనివాసరావు, గంజి వెంకట సుబ్బారావు, బడిగింజల నరసింహారావు, నాసిక వీరభద్రయ్య, నరాల తిరుపతరాయుడు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

చిప్‌డిజైనింగ్ వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులు

చిప్ డిజైనింగ్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో చిప్ డిజైనింగ్పై వర్క్ షాపు విజయవంతంగా ముగిసినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 5నుండి 20వరకు బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో చిప్ డిజైనింగ్‌పై వర్క్ షాపు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. ఆధునిక ఎలక్ట్రానిక్స్‌లో చిప్ డిజైనింగ్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని అన్నారు. వివిధ పనులను, వేగతంగాను, ఖచ్చితంగాను నిర్వహించటానికి ఎలక్ట్రానిక్స్ పరికరాలను పనిచేయించటానికి సరియైన చిప్ డిజైనింగ్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని తెలిపారు. చిప్ డిజైనింగ్‌లో ప్రాథమింక అంశాలు, చిప్ తయారిలోని వివిధ దశలు, చిప్ తయారు చేసేటపుడు ఏ అంశాలు దృష్టిలో ఉంచుకొవాలనే అంశాలపై అవగాహన కల్పించినట్లు ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. చిప్ డిజైనింగ్‌పై విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించి చిప్స్ తయారు చేయించినట్లు తెలిపారు. ఎపిఎస్‌ఎస్‌డిసి నుండి సిహెచ్ గోపిరాజు, ఎం ఉమామహేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులచే చిప్స్ తయారు చేయించారని తెలిపారు. వర్క్‌షాపుకు ఎన్‌వి రాఘవస్వామి, ఎస్ రవీంద్ర కన్వీనర్లుగా వ్యవహరించారు.

మొక్కలు నాటుతున్న రోటరీ ప్రతినిధులు

ట్రీ గార్డ్స్ ఏర్పాటు

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నూతలపాడు చెరువు కట్ట మీద పర్యావరణ పరిరక్షణలో బాగంగా మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఎర్పాటు కార్యక్రమాన్ని క్లబ్ అద్య క్షులు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకర్లపూడి చెన్నయ్య మాట్లాడుతూ చెట్లను పరిరక్షించే బాధ్యతను పంచాయతీ తరపున నిర్వహిస్తామని తెలిపారు. పంచాయితీ కార్యదర్శి భీమినేని హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామానికి మరిన్ని మొక్కలు, టీ గార్డ్స్ అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, భవనం రాజగోపాలరెడ్డి, సభ్యులు కోమటి ఆంజనేయులు, కారుమూడి సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ వనుకూరి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామైక్య సంఘాల అధ్యక్షుల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. మండల సమైక్య అధ్యక్షురాలు కర్ర స్వరాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏటీఎం శ్రీమన్నారాయణ వివిధ రకాల అంశాలు వివరించారు. సంఘాలు బలోపేతం కావడానికి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు మండల సమైక్య ద్వారా ప్రభుత్వం నుండి మంజూరయ్యే పథకాలను గ్రూపు సభ్యులకు చేరవేయాలని అన్నారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి గ్రామైక్య సంఘాల అధ్యక్షులు కృషి చేయాలి అన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని సభ్యులకు వివరించి అవగాహన పెంచాలన్నారు. నూతన సభ్యులకు జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు అవసరమైన ప్రణాళికలు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో సీసీలు హనోక్, సాంబయ్య, రజిని, అకౌంటెంట్ శిరీష ఉన్నారు.

వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలి

రైతు సంఘం నేతల డిమాండ్

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని పోతర్లంక శివారు గ్రామాలైన జువ్వలపాలెం, తిప్పలకట్ట, తడికలపూడి, కిష్కిందపాలెం, పోతర్లంక, తోకలవారిపాలెం గ్రామాల రైతులు కలిసి జువ్వలపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర వ్యవసాయానికి 9గంటల విద్యుత్ ఇవ్వాలని శుక్రవారం ధర్నా నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర ఉన్న లైన్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడుతూ మండలంలోని లంక గ్రామాల్లో వాణిజ్య పంటలైన అరటి, కంద, తమలపాకు, పసుపు, కూరగాయలు, మినుము పంటలను పండిస్తున్నారని అన్నారు. గతంలో వ్యవసాయానికి 9గంటల విద్యుత్తు ఇచ్చేవారని తెలిపారు. కానీ కొద్ది రోజులుగా ఏడు గంటలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. దీంతో పంటలకు నీటి సరఫరా అందడం లేదని చెప్పారు. పంటలకు సరైన నీటి తడులు ఇవ్వడానికి 9గంటల

9గంటల విద్యుత్ ఇవ్వాలని వినతి పత్రం ఇస్తున్న రైతునేతలు

విద్యుత్ అవసరమని అన్నారు. ప్రస్తుత వర్షా బావ పరిస్థితులు రైతులు అనుకూలంగా లేవన్నారు. ఇప్పటి వరకు రూ.వేల పెట్టుబడులు పెట్టారని అన్నారు. విద్యుత్ 9గంటలు ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. ప్రస్తుతం కంద, పసుపు ఊట దశలో ఉన్నాయని అన్నారు. ఈ దశలో నీరు అందకపోతే దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై విద్యుత్ బిల్లులు రూపంలో ప్రజలకు షాకులు ఇస్తున్నాయని ఆరోపించారు. గతంలో వాడుకున్న బిల్లులు కట్టిన మరల సర్దుబాటు చార్జీలు పేరుతో జనంపై రుద్దుతున్నారని అన్నారు. విద్యుత్ చార్జీలే కాకుండా రకరకాల పేర్లతో జనాన్ని పీల్చి పిప్పు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 9గంటలు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని లేని పక్షంలో 10రోజులు తర్వాత సబ్ స్టేషన్ ముందు నిరసనకు దిగుతామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ 200యూనిట్లలోపు పేదలకు ఉచిత విద్యుత్తు ఇస్తానని చెప్పిన జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు క్రమంగా నీరుగాస్తుందని అన్నారు. తాజాగా ప్రతి ఇంటికి, షాప్‌కి స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో రైతులు మురుగుడు సత్యనారాయణ, బోసు, వెంకటరత్నం, రాంప్రసాద్, మండవ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదరికం నుంచి విముక్తే లక్ష్యం

పాదయాత్రలో మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్

ప్రజాశక్తి - పంగులూరు

పేదరికం నుంచి విముక్తే ధ్యేయంగా, పేదల ఐక్యతే లక్ష్యంగా ఐక్యత విజయపథం పాదయాత్ర కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డు ఐఏఎస్ జీఎస్ఆర్‌కెఆర్ విజయ్ కుమార్ చెప్పారు. ఐక్యత విజయ పదం పాదయాత్ర శుక్రవారం అలవలపాడు, తూర్పుతక్కెళ్ళపాడు, తూర్పుకొ ప్పెరపాడు మీదుగా పంగులూరు చేరింది. తరాలు మారినా, పేదల తలారాతలు మాత్రం మారడం లేదని అన్నారు. శ్రమజీవుల అనైక్యతే ఇందు కారణమని అన్నారు. చమటోడ్చి పనిచేసే ప్రజలంతా ఐక్యం కావాలని కోరారు. అధికారంలో భాగస్వామ్యానికి చేరువ కావాలని అన్నారు. పేద జనానికి స్థిరాస్తి, సుస్థిర జీవనోపాధి ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని అన్నారు. ఇందుకోసం తాను 65రోజుల నుండి పాదయాత్ర చేస్తూ పేదల స్థితిగతులు తెలుసుకుంటూ వచ్చానని చెప్పారు. గ్రామాల్లో పేదలు పడే ఇబ్బందులు, నిరక్షరాస్యత, వివక్ష వంటి అంశాలన్ని తన దృష్టికి వచ్చాయని చెప్పారు. పేదలకి అండగా

మాట్లాడుతున్న రిటైర్డు కలెక్టర్ విజయకుమార్

సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పేదలంతా ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ, నిర్భయంగా ఓటు వేసుకోవడం, రికార్డు స్థాయిలో ఇంటి పట్టాలు ఇవ్వటం, వ్యవసాయ కూలీలను భూ యజమానులుగా చేయటం, నిరుపేద మహిళలను రాజకీయ నాయకులుగా, తిరుగులేని శక్తిగా రూపొందించడం, లక్షల మంది నిరక్షరాస్యులలో అక్షర జ్యోతిని వెలిగించడం, విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడం తన పాదయాత్ర లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, కత్తి బాల కోటేశ్వరరావు, రాజశేఖర్, నాగరాజు, శ్యామ్, బాలచంద్ర, అంకమ్మరావు, పూర్ణ పాల్గొన్నారు.

రూ.లక్షలు వెచ్చించినా పరిష్కారమేదీ?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో 8, 9వార్డుల్లో నెలకొన్న మురుగునీటిని బయటకు తరలించేందుకు అధికారులు లక్షలు వెచ్చించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఈ వార్డుల్లో వర్షపు నీరు, ప్రక్కనున్న సాగునీటి కాలువ ఊట నీటితో రహదారులు సైతం మునిగిపోయాయి. దోమల వృద్ధి చెంది ఆ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులకు గురౌతుంటారు. సమాచారం తెలుసుకున్న జిల్లా స్థాయి అధికారులు మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఇదే అదునుగా పంచాయతీ అధికారులు, కొందరు పాలకవర్గ సభ్యులు కలసి మురుగు నీటిని బయటికి తరలించేందుకు పనులు చేయించారు. సుమారు 25గంటలు ప్రొక్లైన్ వినియోగించి కాలువ నిర్మాణం చేపట్టడమే కాక మరో 3రోజుల పాటు ఆయిల్ ఇంజన్‌తో నీటిని బయటికి తరలించారు. దీనికి ప్రొక్లైన్‌కు రూ.40 నుండి రూ.50వేలు, ఆయిల్ ఇంజన్‌కు మరో రూ.20 నుండి రూ.30వేల వరకు మాత్రమే ఖర్చయి ఉంటుందని పలువురు పాలక వర్గ సభ్యులు చెబుతున్నారు. మొత్తానికి కలిపి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో కుమ్మక్కై సుమారు రూ.4లక్షల వరకు వెచ్చించినట్లుగా చూపించటం ఆరోపణలకు కారణమైంది. జరిగిన ఖర్చులో సహజంగా 10 నుండి 20 శాతం బిల్లులు అదనంగా చూపిస్తూ ఉంటారు. కానీ ఏకంగా రూ.లక్షలు ఖర్చు చేసినట్లు చూపించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల పరిశీలనలో మురుగుపారుదలకు చర్యలు తీసుకోమని చెప్పారే తప్ప నిబంధనలకు విరుద్ధంగా పనులు చేసి లక్షలాది రూపాయలు

ఇళ్లమద్య నిల్వ ఉన్న మురుగునీళ్లు

దోచుకోమని చెప్పలేదని అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించినా నేటికీ ఎక్కడి మురికి అక్కడే తాండవిస్తుందని గ్రామస్థులు అంటున్నారు. ఇదిలా ఉండగా కొందరు పాలకవర్గ సభ్యులు సైతం వారి వార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోగా పంచాయతీ సొమ్ము ఏ విధంగా దోచుకోవాలనే ఆలోచనలో ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లక్షలు వెచ్చించినా పరిష్కారం కాని మురుగు సమస్యతో నేటికీ ఆ ప్రాంతంలో అనేకమంది ఇళ్లు విడిచి బయట అద్దెకి ఉంటున్న సంఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. పంచాయతీలో ఒక కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు మాత్రమే కాక సర్పంచ్ సైతం ఇదే బాటలో నడుస్తున్నారనే ఆరోపణ వినిపిస్తున్నాయి. సొమ్మును దోచుకునేందుకు చూపించే ఆసక్తిని అభివృద్ధిపై చూపిస్తే ప్రజలు విశ్వసిస్తారు. ప్రస్తుత పాలవర్గం అనుసరిస్తున్న విధానాల దృష్ట్యా గత పాలకవర్గమే మేలనే విధంగా ఉందని అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజా వ్యతిరేకతతో వైసిపికి నష్టం జరిగే అవకాశం ఉందని వైసిపి నేతలే అంటున్నారు. పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారుల దృష్టికి వ్రాతపూర్వకంగా తీసుకెళ్లాలని కొందరు పాలకవర్గ సభ్యులు ప్రయత్నిస్తున్నారు.

నిధులు లేక అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం

నిధులు రాక నిలిచిన పనులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు – నేడు పాఠశాలల ఆధునికరణ పనులు నిధుల లేమితో నిలిచిపోయాయి. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత ప్రస్తుతం 2వ విడత నాడు – నేడు పనులు జరుగుతున్నాయి. ఈ విడతలో మండలంలో 14పాఠశాలలు, 5అంగన్వాడి కేంద్రాలు నాడు – నేడు కింద గుర్తించి పనులు చేపట్టారు. వీటిలో కొన్ని పాఠశాలలకు అదనపు తరగతులు మంజూరు కాగా మరి కొన్ని పాఠశాలలకు 10కాంపోనెంట్ కింద మంజూరయ్యాయి. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేపట్టే అంశాలపై ప్రచారం చేసుకునేంత ఆర్భాటం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. మంజూరైన నిధులు మొత్తం ప్రభుత్వం విడుదల చేస్తే ఈపాటికె రెండో విడత నాడు – నేడు పనులు పూర్తయి ఉండేవి. కానీ ఇప్పటివరకు 22.5శాతం మాత్రమే నిధులు మంజూరు చేసింది0 ఇంకా 77.5శాతం నిధులు మంజూరు కావాల్సి ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు మాత్రం నిర్మాణ పనులు ఎందుకు నిలిపివేశారు? తక్షణమే కొనసాగించండి అంటూ క్షేత్రస్థాయిలో ఆయా పాఠశాల హెచ్‌ఎంలపై ఒత్తిడి తెస్తున్నారు. నిధులు మంజూరు కాకుండానే పనులు చేయమంటే ఎలా చేయాలంటూ కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. రెండో విడతలో మంజూరైన పనులకు విడుదల చేసిన నిధులు రు.1.42కోట్లు కాగా ఖర్చు చేయగా మిగిలినది రు.50వేలు మాత్రమే. ఇంకా మండలానికి రూ.12కోట్లు నిధులు మంజూరైతేనే నిలిచిపోయిన పనులు పూర్తిస్థాయిలో జరగనున్నాయి.

పనులలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యం

నాడు – నేడు పనుల పర్యవేక్షణ, అంచనాలు రూపొందించుట, జరిగిన పనులను ప్రభుత్వానికి నివేదించుట వంటి అంశాలను క్షేత్రస్థాయిలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే బాధ్యత. దీంతోపాటు 10కాంపోనెంట్ కింద జరగవలసిన పనులకు ముందుగా తయారుచేసిన అంచనాలను సంబంధిత కాంట్రాక్టర్లు, హెచ్‌ఎంలకు అందించాల్సి ఉంది. కానీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ముందుగా ఇవ్వకపోవడంతో తాము అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చిందని వాపోతున్నారు. పిఆర్ ఏఈ కూడా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మరో నాలుగైదు నెలలలో ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా నాడు – నేడు పనులు కింద రావాల్సిన నిధులు మంజూరవుతాయో లేదో అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధుల మంజూరు కాకపోతే చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చేపట్టిన నాడు – నేడు పనుల నిధుల మంజూరుపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు

మందులు పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

ప్రజాశక్తి - టంగుటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటివద్దకే వైద్య, ఆరోగ్య సేవలు వచ్చాయని వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. పెద్ద, పెద్ద డాక్టర్లు మన గ్రామానికే వచ్చి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ నయం కాని జబ్బులకు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు పంపి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మళ్లీ ఇంటికి చేర్చే కార్యక్రమం ఆరోగ్య సురక్ష ద్వారా జరుగుతుందని చెప్పారు. ఇలాంటి విధానం గత ప్రభుత్వంలో ఎప్పుడైనా ఉందా అని ప్రశ్నించారు. ఇదంతా ఎవరు చేస్తున్నారని అడిగి ప్రజల ద్వారా జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నాడని సమాధానం చెప్పించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి జబ్బులను బట్టి అవసరమైన మందులు ఇవ్వాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మాధవీలత, ఎన్ హెచ్‌ఎం డిపీఎంఓ వాణిశ్రీ వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జబ్బు తీవ్రతను బట్టి నయం అయ్యేంత వరకు కోర్సు ప్రకారం రోగులకు మందులు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది మళ్లీ ఇంటికి వెళ్లి రోగి పరిస్థితిని పరిశీలించి అధికారులకు నివేదిక ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కారుమంచి వైద్య శిబిరంలో 409మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు నలుగురిని గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నం శ్రీనివాస్, తహశీల్దార్ కొల్లి బోయిన సంజీవరావు, వైసిపి మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మాజీ సర్పంచ్ ఆనం సత్యనారాయణరెడ్డి, పుట్టా వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి పి శ్యామ్‌సుందర్, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్ ప్రసాద్‌బాబు, డాక్టర్ జి బాలాజీఅశోక్, డాక్టర్ అత్తంటి దివ్యశ్రీ, ఐసిడిఎస్ షేక్ సైదాబీ ఉన్నారు.

శింగరాయకొండ : మండలంలోని శానంపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. కొండేపి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగనవాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ బలికూర బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, డాక్టర్ చైతన్యకష్ణ, డాక్టర్ ధీరేంద్రకుమార్, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ఉజ్వల, ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ మసూద్‌అలీ ఉన్నారు.

కొండపి : ప్రజల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు భరోసా ఇస్తున్నాయని నెన్నూరుపాడు సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేసి మరిన్ని వ్యాధులను చేర్చారని అన్నారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో ప్రజల వద్దకి డాక్టర్లను పంపి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వైద్య సేవలు అందిచేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. శిబిరంలోని వివద స్టాల్స్‌ను పరిశీలించారు. 305మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి సింగారావు, డాక్టర్లు పి అనూషా, ఐ ప్రియాంక, ఏ లీనారాఫెల్, ఐ దివ్యశ్రీ, బి పెంచలప్రసన్న, పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చీమకుర్తి : మండలంలోని పులికొండ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరూ అశ్రద్ధ చేయరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోనరెడ్డి ఎంతో ప్రతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మూర్తి, వైఎస్ ఎంపిపి లక్ష్మయ్య, సర్పంచ్ మక్కెన రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి వై శ్రీనివాసరావు

విద్యార్థులతో మాట్లాడుతున్న లెక్చరర్ వై వెంకట్రావు

చదవటం అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - కొండపి

ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో ఉండే పుస్తకాలలో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు చదవటం అలవాటు చేసుకొవాలని కాలేజి లెక్చరర్ వై వెంకట్రావు సూచించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా చదవడం మా కిష్టం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా బ్లయిండ్ యాక్టర్ పాటలు పాడి విద్యార్థులను అలరించారు. విద్యార్థులకు పాటల పోటీలు, కుర్చీలాట, నృత్య పోటీలు గ్రంథపాలకుడు బి కోటేశ్వరరావు నిర్వహించారు.

ఎలుకల నివారణతో పంటకు రక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

వ్యవసాయాధికారిణి సునీత

ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగుచేసిన రైతులందరూ ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఎఒ సునీత సూచించారు. వేమూరు మండలంలోని గ్రామాల్లో ఎలుకుల నిర్మాణకై చేపట్టాల్సిన చర్యలపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. రైతులు ముందుగానే ఎలుకలు సంచరించే ప్రాంతాన్ని గుర్తించి ప్రభుత్వం అందించే బ్రోమోడయోలిన్ మందును 96శాతం నూకల తో 2గ్రాముల మందును, 2గ్రాముల నూనెతో కలిపి పొట్లాలు కట్టి ఉంచాలన్నారు. ప్రస్తుతం వరి పైరు చిరు పొట్టదశలో ఉండగా ఎలుకల సంచారం అధికమై పైరును నాశనం చేసే ప్రమాదం ఉందన్నారు. వరి పొలాల్లో ఎలుకల బుట్టలు ఏర్పాటు చేయడం, జీవ బోరియాలలో ఊదర యంత్రం ద్వారా పొగ పెట్టడం ద్వారా కూడా ఎలుకలను నిర్మూలించవచ్చునని సూచించారు.

అమర్తలూరు (చెరుకుపల్లి) : మండలంలోని అన్ని పంచాయతీలలో ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎఒ తెలిపారు. రైతులందరూ తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి ఎలుకల మందును ఉచితంగా తీసుకోవాలని తెలిపారు.

అమెరికాకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

కవి డాక్టర్ బీరం సుందరరావు

ఈనెల 21,22 తేదీల్లో అమెరికాలోని మిలిపిటస్‌లో జరగనున్న అమెరికా తెలుగు సాహిత్య సదస్సులో ప్రసంగించేందుకు ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావుకు ఆహ్వానం అందింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో సిలికానాంధ్ర యూనివర్సిటిలో జరిగే 2రోజుల తెలుగు సాహిత్య సదస్సుకు బీరం సుందరరావును ఆహ్వానిస్తూ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ వంగూరి చిట్టేన్ రాజు లేఖ పంపారు. ఆధునిక తెలుగు కవిత్వంలో కొత్త గొంతులు అంశంపై ఆయన ప్రసంగించనున్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంఎల్యేస్వామి

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి - కొండపి

మండలంలోని పెదకండ్లగుంట పంచాయితీ జాళ్లపాలెంలో బ్రహ్మంగారి దేవస్థానంలో బ్రహ్మయ్య, జగదీశ్వరి పెళ్లికి కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోల శ్రీ బాలవీరాంజనేయస్వామి హాజరై వధూవరులను ఆశీర్విదించారు. కార్యక్రమంలో బత్తుల నారాయణస్వామి, చింతల వెంకటరావు, గోగినేనివారిపాలెం సర్పంచ్ కొమ్మాలపాటి లక్ష్మినర్సు పాల్గొన్నారు.

ఆగిన సాగర్ నీళ్లు

- తాగునీటి చెరువులకు చేరలేదు
- నిండని తాగునీటి చెరువులు
- గ్రామాల్లో తాగునీటికీ తప్పని కష్టాలే

ప్రజాశక్తి - పంగులూరు

తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు సాగర్ నీళ్ల ఇస్తున్నామని అధికారులు చెప్పారు. కాలువలకు నీళ్ల వదులుతున్నట్లు ప్రకటించారు. ఆ నీటితో తాగునీటి చెరువులను మాత్రమే నింపుకోవాలని సూచించారు. అయితే చెరువులకు నీళ్ల పెట్టకుండానే సాగర్ నీళ్ల ఆపేశారు. దీంతో పూర్తిగా చెరువులుపైన ఆధారపడిన అనేక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నాగార్జున సాగర్ కాలువల ద్వారా తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం సాగర్ కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసింది. ఈ నీటిని వ్యవసాయ భూములకు కాకుండా కేవలం తాగునీటి చెరువులకు మాత్రమే నింపుకోవాలని ఆదేశించింది. అధికారులు కూడా కేవలం తాగునీటి చెరువులకు మాత్రమే నీరు పెట్టుకోవాలని, ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాగర్ నీరు ఈనెల 15న రామకూరు రెగ్యులేటర్ దగ్గరకు చేరింది. అక్కడి నుండి పమిడిపాడు మేజర్ కాలువ ద్వారా పంగులూరు మండలంలోని తొమ్మిది తాగునీటి చెరువులకు సాగర్ కాలువల ద్వారా తాగునీటిని నింపాల్సి ఉండగా కేవలం రెండు చెరువులకు మాత్రమే నీరు నింపారు. ఇంకా మండలంలో ఏడు తాగునీటి చెరువులకు నీరు నింపాల్సి ఉంది. అయితే సాగర్ కాలువలో నీరు ఈనెల 16నే ఆగిపోవడంతో ఏడు చెరువులకు నీరు ఎలా నింపాలని అధికారులకు, ఆయా గ్రామాల ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై పమిడిపాడు మేజర్‌పై ఉన్న సాగర్ ఎఈ విశ్వమోహన్‌ను "ప్రజాశక్తి" వివరణ కోరింది. ఈనెల 16వరకు రామకూరు రెగ్యులేటర్ దగ్గర 350క్యూసెక్కులు సాగర్ నీరు వస్తున్నాయని, అయితే 16నుండి కేవలం 150క్యూసెక్కులు మాత్రమే నీరు తగ్గడంతో ఆ నీటిని యద్దనపూడి బ్రాంచ్ కెనాల్‌కు పంపుతూ పమిడిపాడు మేజర్‌కు నీటిని నిలుపు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం యద్దనపూడి బ్రాంచ్ కెనాల్‌కు మాత్రమే నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. పమిడిపాడు మేజర్ కాలువకు నీటి సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. దీనివలన పంగులూరు మండలంలోని ఏడు చెరువులతో పాటు కోరిశపాడు మండలంలోని కొన్ని చెరువులకు కూడా నీటి సరఫరా ఆగిపోయిందని చెప్పారు. పైనుండి మరలా నీటి సరఫరా పెంచితే మిగతా చెరువులకు కూడా నింపుతామని అన్నారు. ఈ ప్రాంతాల్లో వర్షాలు లేక ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చెరువుల్లో నీళ్ల లేకపోతే ఆయా గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, అధికారులు తక్షణమే చెరువులు మొత్తానికి తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

నీళ్లులేక అడుగంటిన సాగర్ కాలువ

ట్రై సైకిల్ అందజేసిన కరణం వెంకటేష్

ప్రజాశక్తి - వేటపాలెం

ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మండలంలోని దేశాయిపేటలో నిర్వహించారు. ఈ సందర్భం వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ తన చేతులమీదుగా పుట్టుకతో దివ్యాంగుడైన షేక్ పీర్ సాహెబ్‌కు ట్రై సైకిల్‌ను అందజేశారు. వైసిపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తిని కలిసి దివ్యాంగుడు షేక్ పీర్ సాహెబ్ కలిసి ట్రై సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపాడు. వెంటనే స్పందించి 24 గంటలలో ట్రై సైకిల్ అందజేసిన కరణం వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కరణం వెంకటేష్‌ను చీరాల ఎంఎల్‌ఏగా గెలిపించాలని అన్నారు.



ట్రైసైకిల్ అందజేస్తున్న కరణం వెంకటేష్

దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

సిపిఎస్ రద్దు చేయాలని దీక్షలు

ప్రజశక్తి - చీరాల

సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ యుటిఎఫ్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన దీక్ష చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు జిపిఎస్ అంటూ అసంబద్ధమైన కొత్తవిధానం ప్రతిపాదించారని అన్నారు. మాట తప్పను మడం తిప్పనన్న సిఎం జగన్ నేడు ఉపాధ్యాయులను తీవ్రంగా మోసం చేసారని ఆరోపించారు. ఇచ్చిన హామీ అమలు చేయమంటే ఉపాధ్యాయుల అణచివేతకు గురి చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె వీరాంజనేయులు, గవిని నాగేశ్వరరావు, బండి బిక్షాలు బాబు, ఎ రామారావు, రమాదేవి పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దారవీడు

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ సందర్భంగా పెద్దారవీడు మండలంలోని మద్దలకట్ట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

మద్దలకట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసాకేంద్రం, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్లను ప్రారంభించిన మంత్రి సురేష్ ప్రారంభించారు. గడపగడపలో మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో గడపగడపకూ తిరిగి సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందచేశారు. ప్రభుత్వ పథకాలు అందిన తీరు పట్ల ప్రజలు సంతప్తి వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి, జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్దగురవయ్య, సర్పంచ్ గుంటు గాలమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటకష్ణారెడ్డి, ఎంపిడిఓ రాజ్‌కుమార్ మండల అగ్రికల్చర్ అధికారి బుజ్జిబాయ్, విద్యుత్ ఏఇ రమేష్, ఏపీఓ సాంబ శివయ్య, ఎపీఎం శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఇ రవీంద్రారెడ్డి, సర్పంచులు రమేష్, సుబ్బయ్య, చిన్నోడు, ఆదాం, వైసీపీ నాయకులు గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వల్లెల ఈశ్వర్‌రెడ్డి, నరాల రామచంద్రయాదవ్, ములా సత్యనారాయణరెడ్డి, ములా శ్రీనివాసరెడ్డి, ఏరువ వెంకటేశ్వర్లురెడ్డి, శొంఠి నాగార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం

- యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్
- నిరాహార దీక్షలు తాత్కాలికంగా వాయిదా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేసే వరకు పోరాటం ఆగదని యుటిఎఫ్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. జిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ప్రతి డివిజన్ కేంద్రాలలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి మాట్లాడుతూ సిపిఎస్‌ను వారం రోజులలో రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అయిందన్నారు. జిపిఎస్‌ను తెరపైకి తెచ్చి అనుకూల సంఘాలతో మద్దతు తెలుపుకొని ఆర్డినెన్స్‌ను ఆమోదింప చేసుకొని అమలు చేయటాన్ని యుటిఎఫ్ ఖండిస్తుందన్నారు. ఇందుకు నిరసనగా ఈనెల 9న రాష్ట్ర ప్రభుత్వానికి నోటీస్ ద్వారా 18 నుంచి నిరవధిక నిరాహార దీక్షకు పిలుపునిచ్చినా అధికారుల నుంచి స్పందన రాకపోవటం శోచనీయమన్నారు. 18న రాష్ట్ర యుటిఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వం నిరాహార దీక్షకు పూనుకోగా, 19 నుంచి రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈనెల 20 నుంచి ప్రతి డివిజన్ కేంద్రాలలో నిరాహార దీక్షలు మొదలయ్యాయన్నారు. ప్రకాశం జిల్లాలో మార్కాపురం, కనిగిరి, పొదిలి, దర్శి కేంద్రాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నిరాహార దీక్షలకు పూనుకున్నారన్నారు. . రాష్ట్ర నాయకులు 3 రోజులుగా దీక్షలో ఉన్నా రాష్ట్ర అధికారులలో ఎలాంటి స్పందన లేకపోవటం రాష్ట్ర యుటిఎఫ్ శాఖ జిపిఎస్ రద్దును ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలని నిర్ణయించటంతో నిరవధిక నిరాహార దీక్షలు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర శాఖ తెలియజేసిందన్నారు. జిల్లాలోని అన్ని యుటిఎఫ్ నిరాహార దీక్ష శిబిరాలను తాత్కాలికంగా వాయిదా వేసి విరమిస్తున్నట్లు వారు తెలియజేశారు.

చివరి భూములకు సాగునీరందేలా

సమగ్ర ప్రణాళికలు రూపొందించండి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సాగర్ ఆయకట్టు చివర భూములకు నీరు అందేలా అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. పంటల సంరక్షణపై రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వారాబంధీ ద్వారా నీరు సరఫరా చేయాలని తెలిపారు. ప్రస్తుతం 4,600 క్యూసెక్కుల నీరు కాల్వలలో విడుదలవుతోందన్నారు. అంతర్గతంగా వారాబంధీ అమలు జరుగుతుందన్నారు. స్థానిక పరిస్థితుల ఆధారంగా అవసరమైనచోట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి నివేదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్‌లో సగటున 120 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా కేవలం 27 మి.మీ.లు మాత్రమే నమోదైందని తెలిపారు. వర్షాలు తక్కువగా నమోదు కావడంతో వారాబంధీ విధానం చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. జలవనరులు, కాల్వల నిర్వహణపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్.ఎస్.పి కాలువ పరిధిలోని 13 మండలాలలో ధాన్యానికి బదులుగా మెట్టపంటలు సాగుచేయాలని రైతులకు సూచించామన్నారు. జిల్లాలోని రైతుల కోసం 15,485 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉంచామన్నారు. అలాగే 32,002 క్వింటాళ్ల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 89 వేల 87 మంది కౌలు రైతులకు సి.సి.ఆర్.సి కార్డులు జారీ చేశామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

మత్స్య సంపద సాగుకు కేంద్ర ప్రభుత్వం బీమా వర్తింప చేయనుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. దీని ద్వారా చేపలు, రొయ్యల చెరువుల యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లాలో 20 వేల ఎకరాలలో చేపలు, రొయ్యలు సాగవుతుండగా కేవలం 9,500 ఎకరాలు మాత్రమే అప్సడా చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. మిగిలిన చెరువులకు రిజిస్ట్రేషన్ పూర్తయితేనే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మినీ గోకులం ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మంతెన దశరథమహారాజు మాట్లాడుతూ ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. చివరి భూములకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దష్టికి తెచ్చారు. ఇలాంటి పరిస్థితులలో మెట్ట పంటలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కోస్తా తీర ప్రాంతాలలో కొబ్బరిచెట్ల సాగుకు రైతులను చైతన్యపరచాలన్నారు. సాగుకాల్వల పూడికతీత మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన కోరారు. పర్చూరు వాగు అభివద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కావూరిపాలెంలో ఇసుక అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి పంట భూములను సంరక్షించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఎల్.డి.ఎమ్ శివకష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి డా.హనుమంతరావు, మత్స్యశాఖ అధికారి పి.సురేష్, ఉద్యానవన శాఖ ఏ.డి జె.జెన్నెమ్మ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవం..

ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు బాపట్ల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా పోలీస్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన స్మతి పెరేడ్ రిహార్సల్స్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. పరేడ్ నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్టోబర్ 21న శనివారం నిర్వహించే స్మతి పెరేడ్‌కు హాజరయ్యే వి.ఐ.పి.లకు, అమర వీరుల కుటుంబ సభ్యులకు, కార్యక్రమంను వీక్షించడానికి వచ్చే అధికారులు, ప్రజలకు ఏ

రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

విధమైన అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ అమరవీరుల స్మతి స్తూపం వద్ద నిర్వహించిన స్మతి పెరేడ్ రిహార్సల్‌ను స్వయంగా వీక్షించి సిబ్బందికి కొన్ని మెళుకువలను సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పిలు టి.వెంకటేశ్వర్లు, ఎస్. ప్రసాద్ రావు, టి.మురళీకష్ణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

నకిలీ స్టాంపుల కేసుపై సమగ్ర దర్యాప్తు

- బాధితులకు న్యాయం చేయాలి - పోలీస్ అధికారులకు ఎస్‌పి మల్లికగర్గ్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ పత్రాలు, స్టాంప్స్ కేసులపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను త్వరితగతిన గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి మలికాగర్గ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇప్పటివరకు నమోదైన 16 నకిలీ డాక్యుమెంట్స్, రబ్బర్ స్టాంప్స్ కేసులపై ప్రత్యేక దర్యాప్తు బృంద అధికారులతో జిల్లా ఎస్‌పి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఆ కేసులలో దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులపై ఆరా తీసి, సంబంధిత సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పలిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ కేసుల్లో పోలీసు, రెవెన్యూ, రిజిస్ట్రార్ శాఖల సహకారం, సమన్వయంతో సమగ్రంగా దర్యాప్తు చేయాలన్నారు. ఇళ్లస్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, డికె,

పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌పి మల్లికగర్గ్

డెత్, ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలన చేసి వాటికి సంబంధించిన అసలు యజమాన్యులు, డాక్యూమెంట్లను గుర్తించాలన్నారు. ఆయా స్థలాలపై నకిలీ పత్రాలు/రబ్బర్ స్టాంపులు ఎవరు సష్టించారు.. ఖాళీ స్టాంప్ పేపర్లు ఎంతమందికి అమ్మారో, వారికి ఉన్న లింకులను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసి వారికి శిక్షలు పడేలా కషి చేయాలని పోలీస్ అధికారులను ఎస్‌పి ఆదేశించారు. ఈ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్ పరిశీలన జరుగుతున్నదని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి అరెస్టు చేసి నిందితులకు శిక్ష పడేలా, బాధితులకు న్యాయం జరిగే విధంగా కషి చేస్తామన్నారు. సమీక్షా సమావేశంలో ఏఎస్‌పి (క్రైమ్) ఎస్‌వి శ్రీధర్ రావు, ఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, దర్శి డిఎస్‌పి అశోక్ వర్ధన్, కనిగిరి డిఎస్‌పి రామరాజు, సిట్ టీం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల అణచివేతే వైసీపీ లక్ష్యం

టిడిపి బాపట్ల ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

వైసిపి అధికారలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడ చూసినా విధ్వంసకర పాలన సాగుతోందని, ప్రతిపక్ష పార్టీల అణచివేతే లక్ష్యంగా వైసీపీ పాలన ఉందని తెలుగుదేశం పార్టీ బాపట్ల ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బాపట్ల నియోజకవర్గ టిడిపి బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో 'నిజం గెలవాలి' సైకిల్ యాత్ర శుక్రవారం పిట్టలవానిపాలెం మండలంలో నిర్వహించారు. మంతెనవారి పాలెం నుండి చందోలు వరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి నరేంద్ర వర్మ సైకిల్ యాత్ర చేశారు. ముందుగా మంతెనవారిపాలెం యస్.సి కాలనీలో బి.ఆర్ అంద్కర్ విగ్రహానికి నివాళులర్పించి.. సైకిల్ యాత్ర

సైకిల్ యాత్రలో టిడిపి బాపట్ల ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తేసేంత వరకు నిరసనలు కొనసాగుతాయన్నారు. ఈ దుష్ట పాలనకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారన్నారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.